విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 29, సెప్టెంబరు - 2024 8 పేజీలు

పేట్రేగిపోతున్న ల్యాండ్ మాఫియా..?

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణం పరిధిలోని మడకలవారిపల్లె ఎస్సీ కులస్తులకు చెందిన మడ కాల వారిపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 789 790 భూమి లో నివాసముంటున్న వైకుంఠం రామకృష్ణ వైకుంఠం రామకృష్ణ భార్య అచ్చమ్మ వారి కుమారులు లపై ల్యాండ్ మాఫియా శుక్రవారం రాత్రి సుమారు ఒంటిగంట టైంలో దాడి చేశారు. 40 మంది రౌడీలతో తెలుగుదేశం పార్టీ వైసీపీ నాయకులు సిండికేట్ గా మారి వారి పై ఏకధాటిగా రాళ్లు విసురుతూ రాడ్లు పట్టుకొని జెసిబిని తీసుకుని వచ్చి నివాసం ఉంటున్న నివాస గృహాలను తొట్టిని పూర్తిగా నేలమట్టం చేసి ఇటు ఎస్సీ కాలనీ దళితులను భూమిలో నివాసమున్నటువంటి వైకుంఠం రామకేశి భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యం చేసి భయంకరమైన దాడి చేయడం జరిగిందన్నారు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడకుండా ఆడవారిని కూడా చూడకుండా జాకెట్లు చీరలు చించి అసభ్య పదజాలంతో తిడుతూ భూమిని చుట్టుముట్టి ఆ భూమిని ఆక్రమించు కునేందుకు సిద్ధమయ్యారని కేవలం వారు భూమిని కొనకుండా అగ్రిమెంట్ ఆధారంగా రికార్డులను కూడా లెక్కచేయకుండా బద్వేలు కోర్టు ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ కూడా లెక్కచేయకుండా వెనుక ముందులేని దళితులపై

2

సీఎం నుంచి అవార్డును అందుకున్న కలెక్టర్ శ్రీధర్

- ఉత్తమ షూటింగ్ స్పాట్‌గా ఎంపికైన హార్సీ హిల్స్

విశాలాంధ్ర-రాయచోటి : సీఎం నారా చంద్రబాబు చేతుల మీదుగా ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా షూటింగ్ స్పాట్ విభాగంలో ఉత్తమ పర్యాటక కేంద్ర అవార్డును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అవార్డును అందుకున్నారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలో పర్యాటక రంగానికి సంబంధించి వివిధ విభాగాలలో ఉత్తమ పర్యాటక ప్రదేశాలకు అవార్డులను ప్రకటించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలంలోని హార్సిలీ హిల్స్, సినిమాల చిత్రీకరణకు అనువైన ప్రాంతంగా గుర్తింపు పొంది, ఉత్తమ పర్యాటక కేంద్ర అవార్డును సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అవార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అన్నమయ్య జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని, రానున్న రోజుల్లో ఈ రంగాన్ని మరింత ప్రోత్సహించి ఎక్కువమందికి ఉపాధి కలిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం పాల్గొన్నారు.

ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల పరిశీలన వందశాతం పూర్తి - కలెక్టర్ శ్రీధర్

విశాలాంధ్ర-రాయచోటి : సెప్టెంబర్ 30లోగా జిల్లాలో ఇంకను మిగిలి ఉన్న ఫ్రీ ఓల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల పరిశీలనను వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తాసిల్దార్లను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నందలి సమావేశం హాలులో ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్ పరిశీలన, అసైన్మెంట్ భూముల ఫ్రీ హెూల్డ్ పరిశీలన, రెవెన్యూ శాఖకు సంబంధించి పిజిఆర్ఎస్‌లో భూమి సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ హెూల్డ్ అయిన భూముల పరిశీలన ప్రక్రియను సజావుగా సాగేందుకు జీఓ 596 నందు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. రీ వెరిఫికేషన్ ప్రక్రియను చట్టబద్ధంగా నిబంధనల మేరకు పక్కాగా చేయాలి. ఇందులో ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వవద్దు. చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. పరిశీలన ప్రక్రియలో పారదర్శకంగా ఉండాలి. చట్ట నిబంధనలకు లోబడి పక్కగా పరిశీలన పూర్తి చేసి నిర్దేశిత నమూనాలో పూర్తిస్థాయి నివేదికలు సమర్పించాలి. పరిశీలన ప్రక్రియలో ఎవ్వరి ఒత్తిడికి లోను కారాదు. నివేదికకు సంబంధించిన ప్రతి ఫైలుకు అవసరమైన డాక్యుమెంట్స్ అన్నింటినీ జత చేయాలి. అలాగే జిల్లావ్యాప్తంగా అసైన్మెంట్ భూముల పరిశీలన కూడా పూర్తిచేసి అక్టోబర్ 20లోగా సంపూర్తి నివేదికలు సమర్పించాలి. క్షేత్రస్థాయిలో వీఆర్వోల పరిశీలనను తాసిల్దార్లు స్వయంగా పర్యవేక్షణ చేయాలి. ఇందులో భాగంగా పిజిఆర్ఎస్‌లో వచ్చిన ఆర్ఓఆర్, భూసేకరణ, సెక్షన్ 22ఏ, భూ ఆక్రమణ చట్టం, హౌసింగ్ అసైన్మెంట్, అసైన్మెంట్ భూముల ఫ్రీ హెూల్డ్ భూముల అంశాలలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి వాస్తవ నివేదికలతో పారదర్శకంగా దంఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలని

2

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి విమర్శ

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలోని మారెమ్మ దేవాలయం వద్ద శనివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి లడ్డు ప్రసాదంపై కూటమి ప్రభుత్వం చేసిన అనుచిత వ్యాఖ్యలకు పాప ప్రక్షాళన పూజలను రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తోందని, తొందరలోనే ప్రజలు ఈ ప్రభుత్వానికి స్వస్తి చెబుతారని ఆయన అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం మహా ప్రసాదం లడ్డూ విషయంలో, లడ్డూలో జంతువుల కొవ్వు, చేప నూనె కలిసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనడం నిజంగా ఆ దేవుడు కూడా ఇటువంటి వ్యక్తులని క్షమించడు అని ఆయన అన్నారు. మాజీ టిటిడి చైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి ,సిబిఐ ఎంక్వైరీ కోరుతున్నా సరే ఈ రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తుండడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్

2

లడ్డూ ప్రసాదంపై అసత్య ప్రచారం తగదు : ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : తిరుమల పవిత్రతను, వెంకటేశ్వర స్వామి వైభవాన్ని, వేంకటేశ్వరస్వామి అత్యంత ప్రీతి పాత్రమైన లడ్డూ ప్రసా దాన్ని రాజకీయ దుర్బుద్ధితో అసత్యాలతో జంతువుల కొవ్వుతో కల్తీ జరిగి నట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో తిరుమలను, తిరుమల లడ్డూ ప్రసాదమును వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి భగవంతుని వేడుకున్నామన్నారు. అందులో భాగంగానే పోరుమామిళ్లలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ ఆప్కాస్ డైరెక్టర్ చక్రవర్తి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వెంగళ్రెడ్డి, మండల జేసీసీ కన్వీనర్ లో హనుమంతు రెడ్డి, రమణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణ రెడ్డి,పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, రాజారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వీరభద్రుడు, బాబు, గంగయ్య, పట్టాభి, శ్రీనివాసుల్ రెడ్డి, ఎంపీటీసీలు వెంకటేశ్వర్లు, గురప్ప, జల్లిచంద్ రాయుడు, వార్డు నెంబర్లు సురేష్, మస్తాన్, శేఖర్, శివ యూత్ అధ్యక్షులు చిత్తగిరి ప్రణీత్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అధిక రేట్లకు "టెండర్"..!

ఫేక్ కొటేషన్‌లతో చేతివాటం.?

కడప జిఎంసిలో బయటకు పొక్కిన బాగోతం..!

విశాలాంధ్ర-కడప: కడప రిమ్స్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ లో చివరికి కార్పెంటరీ పనుల్లో కూడా కాసులు బాగా దండుకునేందుకు టెండర్ పెట్టారు. సాధారణంగా ఏదైనా పనులు చేయించాలంటే టెండర్లు పిలవడం జరుగుతుంది. అయితే టెండర్ లో కోడ్ చేసిన రేట్లు, వాళ్ళ అర్హతలు, రేట్లు కోడ్ చేసిన కొటేషన్లు ఋులాంటివి అనే వివరాలు పరిశీలిస్తారు. కొటేషన్లకు మార్కెట్లో దొరికే వస్తువులకు దగ్గర దగ్గరగా రేట్లు కూడా ఉండే విధంగా చూస్తారు. అయితే కడప జిఎంసిలో కార్పెంటరీ ఉడ్ వర్క్ సంబంధించి టెండర్‌లో ఇవేమీ పట్టించుకున్నట్లు లేదు ఫేక్ టెండర్ తో చేతివాటం ప్రదర్శించే వారికి అక్కడి నిర్వాహకులు ఈ పనులు అప్పగించే తంతు సాగిందని సమాచారం. దీంతో అధిక రేట్లకు టెండర్లు కాంట్రాక్టు దక్కించుకున్నట్టు తెలుస్తోంది. దీని పై అక్కడి సిబ్బంది నుంచే ఆరోపించిన వినవస్తున్నాయి. కడప ప్రభుత్వ వైద్య కళాశాల (జిఎంసి)లో గ్రౌండ్ ఫ్లోర్ కార్పెంటర్ వుడ్ వర్క్ కు సంబంధించిన వర్క్ ను దక్కించుకునేందుకు ఫేక్ కొటేషన్లు అత్యధిక రేట్లు వేసుకొచ్చిచారనే ఆరోపణలు ఉన్నాయి. ఏమాత్రం అవగాహన, అనుభవం లేని గుత్తేదారుకు స్టోర్లో పని చేసే సిబ్బంది కమిషన్లకు కక్కుర్తి పడి టెండర్లు ఇచ్చారనే విమర్శలు వస్తున్నాయి. అనుభవం ఉన్న డీసీఎంఎస్ ప్రభుత్వ సంస్థ ఉన్నా వారికి టెండర్ ఇవ్వకుండా ప్రైవేటు ఫేక్ ఏజెన్సీలకు టెండర్లు ఖరారు చేయడం, జీఎస్టీ, ఫోన్ నెంబర్ కూడా లేకుండా ఉండే ఫేక్ కొటేషన్లు జి ఎం సి స్టోర్లో పని చేసే సిబ్బంది స్వీకరించారని, అనుభవం ఉన్న సొసైటీలవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు డోర్ కు టవర్ బోల్ట్ 150 రూపాయలు అవుతుంది. వీరిచ్చిన కొటేషన్ లో 750 రూపాయలు ఇచ్చారు. దాదాపు 3లక్షల రూపాయల కు ఇలాంటి కొటేషన్‌లు ఇచ్చారని సమాచారం. వర్క్ చేయనున్న ఈ కాంట్రాక్టర్ కు వంద శాతం అడ్వాన్స్ పేమెంట్ ఇచ్చారని కూడా తెలుస్తోంది. మరి ఈ టెండర్ వ్యవహారంపై జిఎంసి ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి.

వందశాతం పూర్తి - కలెక్టర్ శ్రీధర్

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ సూచించారు. అనంతరం ఆయా మండలాలలో ఫ్రీ ఓల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల పరిశీలన, అసైన్మెంట్ భూముల ఫ్రీ హోల్డ్ అంశాలలో పరిశీలించాల్సిన భూములు ఎన్ని, ఎంత మేర పరిశీలించారు, ఇంకెంత శాతం పరిశీలించాల్సి ఉంది, పెండింగ్ ఉండడానికి గల కారణాలు, ఇప్పటివరకు పరిశీలన పూర్తి చేసిన వాటిలో ఆమోదించినవి ఎన్ని, తిరస్కరించినవి ఎన్ని తదితరాలలో తాసిల్దార్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, డిఆర్ఓ సత్యనారాయణ రావు రంగస్వామి, తాసిల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేట్రేగిపోతున్న ల్యాండ్ మాఫియా..?

(మొదటి పేజీ తరువాయి)

దాడులకు తెగబడి వారి ప్రాణాలైనా తీసి భూమిని స్వాధీనం చేసుకునేటందుకు సిద్ధపడ్డారని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోకపోతే బద్వేల్ లో ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలు బతికే టువంటి పరిస్థితి కనిపించడం లేదని దళితుల వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దళితులకు వారి ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు. దళిత హక్కుల పోరాట సమితి పర్యటన బద్వేల్ పరిధిలోని మడకలవారిపల్లె లో దళితులపై దాడి జరిగిన ప్రదేశంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నాగదాసరి ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో శనివారం పర్యటించి దాడికి గల కారణాలను దాడి కారణమైన స్థలాన్ని పరిశీలించి సంఘటన గల కారణాలను తెలుసుకొని ఏదైనా ఉంటే రెవెన్యూ ద్వారా సమస్యను పరిష్కరించు కోవాలి కానీ ఈ విధంగా దాడులను చేయడం కరెక్ట్ కాదని సంఘటనను దళిత హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుందని దళితులకు న్యాయం జరిగేంత వరకు దళిత హక్కుల పోరాట సమితి అండగా ఉంటుందని జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి)

జగన్మోహన్ రెడ్డి తిరుమల పర్యటనను రౌడీలు, గుండాలను పెట్టి అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికే ఒక మాయని మచ్చగా మిగిలిపోతుం దన్నారు. తిరుమల దర్శనానికి వెళ్లడానికి డిక్లరేషన్ అడగడం ఈ ప్రభుత్వం వందరోజుల పరిపాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి దేవునితో చెలగాటమాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన దుయ్యబట్టారు. తొందరలోనే ప్రజలు మీ భరతం పడతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జడ్పిటిసి దాసరి పెంచలయ్య, రాజంపేట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, వైఎస్ఆర్సిపి నాయకులు గడికోట వెంకటసుబ్బారెడ్డి, సిద్ధవరం గోపిరెడ్డి, అరిగెల సౌమిత్రి, గీతాల నరసింహారెడ్డి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, హస్తవరం సుబ్బరామిరెడ్డి, గుండు మల్లికార్జునరెడ్డి, మధురాజు, భాస్కర్ యాదవ్, ముమ్మిడిశెట్టి సుధాకర్, మహాబూబ్ బాషా, అరిగె హరిబాబు, పుత్తా శంకర్, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, మోదపోతుల సుధా, నల్లతి మాయపల్లి నర్సారెడ్డి, మధు యాదవ్, నవాబ్ జాన్, లాయర్ షేక్, రాజశేఖర్ రెడ్డి, విజేయుడు, ఏలుమలై, ఆర్టీసీ నరసింహారెడ్డి, గంగిరెడ్డి, వార్డ్ మెంబర్లు ఆదినారా యణ, కొర్లకుంట సుధాకర్, గుండ్లూరు కళ్యాణ్ రెడ్డి,ఎముక దుర్గయ్య, పాటూరు నరసింహారెడ్డి, దండు గోపి, పాపినేని విశ్వనాథరెడ్డి, సుబ్బరాజు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

సామాజిక సేవ స్ఫూర్తిని పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వ విద్యా లయం జాతీయ సేవ పథకం యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో కడప - పులివెందు రోడ్డు ఇరువైపుల ఉన్న ముళ్ళు చెట్లను - తొలగించారు. రహదారికి ఇరువైపుల ఉన్న 15కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. "స్వచ్ఛత హి సేవ కార్యక్రమంగా భాగంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నామన్నారు. అందరం కలసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. కడప - పులివెందుల రహ దారిపై మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. జాతీయ సేవ పథకం యూనిట్-3పీవో డా.శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ వెంకటరామిరెడ్డి హాజరై సందేశం ఇచ్చారు.

ఎస్పీ చొరవతో మలేషియా నుండి పీలేరుకు చేరుకున్న బాధితుడు

బాధితుడిని స్వదేశానికి రప్పించిన జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు

విశాలాంధ్ర-రాయచోటి :మలేషియా దేశంలో ఉపాధి కోసం వెళ్లి ఇబ్బందులు పడుతున్న పీలేరు ఇందిరమ్మ కాలనీకి చెందిన ఆవలకుంట మునిస్వామిని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చర్యలు తీసుకుని స్వదేశానికి సురక్షితంగా రప్పించారు. బతుకుదెరువు కోసం మలేషియా వెళ్లి చిత్ర హింసలకు గురవుతున్న పీలేరు ఇందిరమ్మ కాలనీలోని బాధితుడు మునిస్వామి భార్య లక్ష్మీదేవి జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా ఎస్పీ వెంటనే స్పందించి పై స్థాయి అధికారుల ద్వారా రప్పించడానికి ఏర్పాటు చేశారు. మలేషియాలో ఇబ్బందులు పడుతున్న బాధితుడిని స్వదేశానికి రప్పించేందుకు విశేషంగా కృషి చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే బాధితుడిని స్వదేశానికి రప్పించేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎస్పీ తన సిబ్బందితో చేసిన ప్రయత్నాలు ఫలించడంతో గతరాత్రి మునిస్వామి సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. మలేషియాలో నర్సరీ పనులు అని చెప్పి కార్ షెడ్ లో పనికి పంపారని, భోజనం పెట్టకుండా కనీసం నీళ్ళు ఇవ్వకుండా వేధించారని, ఏజెంట్ మోసపూరిత వీసా తీయడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు వారు తనను కొట్టి చిత్రహింసలకు గురి చేస్తున్నారని కన్నీటి పర్యంతమై బాధితుడు మునిస్వామి భార్య లక్ష్మీ దేవికి వీడియో కాల్ ద్వారా బోరున విలపిం చాడు. జిల్లా ఎస్పీని బాధితుడి భార్య లక్ష్మీదేవి కలిసి భర్త పడుతున్న బాధను విన్నవించు కున్నారు. తీవ్ర కష్టాలలో ఉన్న తమ భర్తను రక్షించి మా ఇంటికి రప్పించేలా చూడాలని వేడుకున్నారు. దీంతో ఎస్పీ గారు స్పందించి మునిస్వామిని మలేషియా దేశానికి పంపిన ఏజెంట్ ను పిలిపించి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఏజెంట్ ద్వారా కష్టాలలో ఉన్న మునిస్వామిని ఇండియాకు రప్పించేందుకు చర్యలు చేపట్టారు. గతరాత్రి సురక్షితంగా మునిస్వామి స్వగ్రామానికి చేరడంతో ఈ రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బాధితుడు మునిస్వామి, భార్య లక్ష్మీదేవి ఎస్పీని కలిసి ఆనందంతో జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం పోలీస్ శాఖకు రుణపడి ఉంటామన్నారు. జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి స్వదేశానికి బయలుదేరేలా తీసుకున్న చర్యల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భగవంతుని రాజకీయాల్లోకి లాగడం దుర్మార్గం : ఎమ్మెల్యే ఆకేపాటి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : భగవం తున్ని రాజకీయాలకు లాగడం దుర్మార్గమైన చర్యని అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షుడు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఒంటిమిట్ట మండలం కోదండ రామా లయాన్ని శనివారం ఆకేపాటి అమ ర్నాథ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిదర్శనం అనంతరం రామాలయం వెలుపల విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి వంద రోజులు అయినప్పటికీ ఇంతవరకు వారు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు వెళ్లిన కూటమి నేడు ఆ పథకాలను అమలుపరచలేక ప్రజల దృష్టి మరలించేందుకే డైవర్షన్ రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. చివరికి కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో జంతుఅవశేషాలు కలిశాయని చెప్పడం బాధాకరమైన అంశం అన్నారు. దీనితో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. తాను కూడా వెంకటేశ్వర స్వామి భక్తులమే అని కాలినడకన 23 సార్లు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించు కున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా పరిపాలన లో పూర్తిగా విఫలమైం దని ఆరోపించారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి గడువు ఇచ్చామని ఇక ప్రజలతో తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి, గురుమోహన్రాజు, మల్ రెడ్డి, జాకీర్, కృష్ణారెడ్డి, రవి, భాస్కర్ రెడ్డి, ఇతర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో "స్వచ్ఛత హి సేవా"

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ కమీషనర్ వై.ఓ. నందన్ ఆదేశాల మేరకు, కడప నగరపాలక సంస్థలోని అధికారులు, ఉద్యోగులు "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమంలో భాగంగా శనివారం వారి సెక్షన్ పరిసరాలను శుభ్రపరచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి సెక్షన్లో ఉన్న వారు, వారి కార్యాలయ పరిసరాలను శుభ్రపరచాలని కమీషనర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ వై ఓ నందన్ మాట్లాడుతూ, "మన నగరం పరిశు భ్రంగా ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత. పరిశుభ్రత మన ఆరోగ్యానికి, మన సమాజ అభివృద్ధికి కీలకమైంది. ప్రతి ఒక్కరు శ్రమించి, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలి. ఇంజినీరింగ్ విభాగం, రెవెన్యూ విభాగం, ఎస్టాబ్లిష్మెంట్ విభాగం, హెల్త్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, నగరపాలక సిబ్బంది అందరూ తమ తమ సీట్లు, పరిసరాలను శుభ్రపరిచి, వ్యర్థాలను తీసివేయడం ద్వారా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. అన్ని సెక్షన్లో ఉన్న చెత్తను వెలికితీసి పేరుకుపోయిన చెత్తను మేనేజర్ షకీల్ అహ్మద్ సిబ్బందిని పిలిపించి వాహనాలు ద్వారా తరలించారు.

రాజకీయాలకు ఆలయాలను వాడుకోవడం సిగ్గుచేటు

విశాలాంధ్ర-రామాపురం: రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం ఆలయాలను రాజకీయాల్లోకి దించడం సిగ్గుచేటైన విషయమని రామాపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపీపీ గడికోట జనార్దన్ రెడ్డి. జడ్పిటిసి మాసన వెంకటరమణలు లు పేర్కొన్నారు. మండల కేంద్రమైన రామాపురం లోని హరిహరాలయంలో శనివారం వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

స్మశాన వాటిక ఆక్రమణపై తహశిల్దారుకు ఫిర్యాదు

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని నాయునివారిపల్లె వద్ద స్మశానవాటిక ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని శనివారం గ్రామస్థులు డిప్యూటీ తాసీల్దార్ తిమ్మారెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 798 ప్రక్కన ఉన్న స్మశాన వాటిక, దేవాలయం భూమిని సదరు సర్వే నంబర్ గల యజమాని యంత్రాలతో చదును చేయించి ఆక్రమించుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.వెంటనే రెవెన్యూ అధికారులు ఆక్రమణ స్థలాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవా లని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో గ్రామస్థులు రవీంద్ర నాయుడు, రాంబాబు నాయుడు,ప్రతాప్ నాయుడు,శ్రీనువాసులు నాయుడు,నరేష్ నాయుడు ,గణేష్ నాయుడు,ఈశ్వర్ నాయుడు,కిషోర్ నాయుడుపాల్గొన్నారు.

కోర్టు భవనాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి శ్రీదేవి

(కేడీపీ పోటో 40)

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక ఉప ఖజానా కార్యాలయాన్ని శనివారం కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి నూతన కోర్టు భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి మాట్లాడుతూ జూనియర్ సివిల్ కోర్టు భవనం బ్రిటీష్ కాలం నాటిదని కాలక్రమంలో భవనం శిథిలవస్థకు చేరుకుంటుంది అన్నారు. నూతన కోర్టుభవనం ఏర్పాటు చేసే వరకు ఉప ఖజానా కార్యాలయంలోని ఓ భవనంలో జూనియర్ సివిల్ కోర్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 25తేదీలోపు నూతన భవనంలోకి కోర్టును ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి లావణ్య.సీఐ. రోషన్. ఎస్ఐ. ప్రతాప్ రెడ్డి. న్యాయవాదులు పుష్పరాజు. రవీంద్ర ప్రసాద్ నారాయణరెడ్డి.భూషణం. ఆర్ అండ్ బి సిబ్బంది కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేటాయించిన స్థలాలలో ఇంటి నిర్మాణం :కమిషనర్ వైఓ నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం లో భాగంగా శనివారంకడప నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ ఉదయం విజిట్ లో భాగంగా కొప్పర్తి లేఔట్ సందర్శించారు. ఈ సందర్భనలో ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి లేఔట్ పరిధిలోని లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ సంస్థ ద్వారా జరుగుతున్న పనులను లబ్దిదారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అన్ని లేఔట్లను స్పెషలాఫీసర్లు అక్కడి లబ్దిదారులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.

లారీ ఇన్నోవా ఢీ..తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : మండలం మంటపంపల్లె సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎంహెచ్ 46 పిఎఫ్ 1871 నెంబర్ గల లారీ ఏపీ 39 హెచ్ఎస్ 3902 నెంబర్ గల ఇనోవా కారు ఢీకొన్నాయి మహారాష్ట్ర లారీ తిరుపతి నుంచి కడప వైపు వెళ్తుంది మైదుకూరు నుంచి శ్రీకాళహస్తికి ఏడు మంది ప్రయాణికులతో ఇనోవా బయలుదేరింది. ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె సమీపంలోవచ్చే సమయంలో లారీ ఇనోవా ఢీకొన్నాయి ఇనోవా పాక్షికంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఎవరు గాయపడలేదని పోలీసులు తెలిపారు.

పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించి న్యాయం చేయాలి

పార్లమెంట్ ఉపాధ్యక్షులు రమేష్ బాబు విజ్ఞప్తి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నిజమైన కార్యకర్తలను నాయకులు, అదిష్టానం వర్గం గుర్తించి న్యాయం చేయాలని తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంటు ఉపాధ్య క్షులు పులేల రమేష్ బాబు అధిష్టానాన్ని కోరారు.శనివారం తెలుగుదేశంపార్టీ కార్యాల యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గతంలో అప్పటి ప్రధాన ప్రతిపక్ష నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను ఆరాచక మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆక్రమంగా జైల్లో పెట్టిన సమయంలో 52 రోజుల పాటు నిరాహారదీక్షలు చేపట్టి పోలీసులు చేత లాఠీ దెబ్బలు తిని జైలుకెళ్లామని ఆవేదన వ్యక్తం చేశారు.ఆలాంటి కార్యకర్తలకు అధిష్ఠాన వర్గం న్యాయం చేయకపోతే ఎలా ఎదుగుతారని ప్రశ్నించారు.ఈ సమావేశంలో టిడిపి నాయ కులు కస్తూరి శ్రీధర్ నాయుడు, ఈశ్వరయ్య నాయుడు, షేక్ కరీముల్లా, వెంకటయ్య నాయుడు, యర్రతోట సురేష్,శివయ్యనాయుడు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

2030 నాటికి రాబిస్ మరణాలను నిర్మూలించాలి

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట ప్రార్ధమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్ ముబీన్ ఆధ్వర్యంలో ప్రపంచ రాబిస్ డే ర్యాలీ, అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వైద్యాధికారి ముబీన్ మాట్లా డుతూ 2030 నాటికి రాబిస్ మరణాలను నిర్మూలించే విదంగా ప్రజలకు రాబిస్ పై అవగాహన కార్యక్రమం ఎర్పాటు చేసి చైతన్య వంతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం మాట్లాడుతూ రాబిస్ సరిహద్దులను విచ్చినం చేయడమే లక్ష్యంగా ప్రపంచ రాబిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. ముబీన్, ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం సూపర్ వైజర్స్ అరుణ కుమారి, ఆశ నోడల్ ఆఫీసర్ కృష్ణ ప్రియా, శోభన్ బాబు, ఫార్మసీ ఆఫీసర్ కేశవయ్య, స్టాఫ్ నర్స్ సుప్రజ, హెల్త్ అసిస్టెంట్ విజయభాస్కర్, మోహన్ కృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు.

విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ 2047లో ప్రతిభ కనబరిచిన సాయి తేజ స్కూల్ విద్యార్థిని

విశాలాంధ్ర - ఖాజీపేట : కడప ఎర్రముక్కపల్లె మున్సిపల్ హైస్కూల్లో శనివారం జరిగిన విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 డిస్టిక్ లెవెల్ స్పీచ్ కాంపిటీషన్‌లో శ్రీ సాయి తేజ హై స్కూల్ విద్యార్థిని ఎల్ సుచరిత ప్రతిభ కనపరచి స్పీచ్ కాంపిటీషన్లో జిల్లా లెవెల్‌లో మూడో స్థానం లో రాణించి కలెక్టర్ శివశంకర్, డీఈవో అనురాధ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం మా పాఠశాలకు గర్వకారణమని శ్రీ సాయి తేజ హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీమతి రాజేశ్వరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థి విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, జరగబోయే ఏ కాంపిటీషన్లలో అయినా ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని విద్యార్థినీ ఆశీర్వదించారు.

స్వర్ణాంధ్ర చేయడమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-గాలివీడు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ చేయడమే ధ్యేయంగా పని చేస్తోందని మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. శనివారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి మస్తాన్ బీ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర విజన్ 2047 పై గ్రామ సభ నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో సర్పంచ్ నారాయణ, టిడిపి నాయకులు మాజీ వాటర్ షెడ్ ఛైర్మెన్ రెడ్డి ప్రసాద్ రెడ్డి,నాగేశ్వర రావు,ఫీల్డ్ అసిస్టెంట్ వీరాంజనేయులు,ఏపిఎంఐపి సైట్ ఇంజినీర్ శివశంకర్, వెలుగు యానిమేటర్ భారతి,వెల్ఫేర్ అసిస్టెంట్ ఖాదర్ బాషా, తెలుగు యువత నాయకులు భాస్కర్ నాయుడు,బాలాజీ, ఆంజనేయులు,డంపింగ్ యార్డ్ సిబ్బంది సాంబ శివ,షౌకత్ అలీ,రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు ప్రారంభం:గత ఐదేళ్లలో పూర్తిగా ఆగిపోయిన చెత్త సంపద కేంద్రాన్ని శనివారం సర్పంచ్ నారాయణ,ఎంపీటీసీ చంద్ర ప్రకాష్ రెడ్డి ,పలువురు టిడిపి నాయకులతో కలిసి పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రారంభించారు.

షిర్డీ సాయిబాబా జన్మదిన వేడుకల్లో సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం మాసాపేటలో కొట్టె పవన్ కుమార్ కుటుంబం వారి స్వగృహంలో షిర్డీ సాయిబాబా 189వ జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన పూజ కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబును ఆహ్వానించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి కేక్ కట్ చేసి భక్తులకు పంచిపెట్టారు, ఈసందర్బంగా ప్రసాద్ బాబు గారిని కొట్టె రాఘవ కుటుంబం ఘజమాల వేసి శాలువా కప్పి సత్కరించారు.

ఓ చందాల చంద్రబాబు.. ఇక చాలు నీ కపటనాటకాలు

చంద్రబాబుపై వైసీపీ నాయకుల ఘాటు విమర్శలు

విశాలాంధ్ర-పులివెందుల: చందాల చంద్రబాబు ఇక చాలించు నీ కపట నాటకాలు అంటూ వైసీపీ నాయకులు హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాపాలను ప్రక్షాళన చేస్తూ వైసీపీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, బలరామిరెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డిలు కార్యకర్తలతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు, తోమాలను వైయస్ మనోహర్ రెడ్డి తలపై పెట్టి గోవింద నామాలను స్మరిస్తూ పూజల నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి తిరుమలకు వెళుతూ ఉంటే ఆయనకు మద్దతుగా అనేకమంది వైకాపాశ్రేణులు వెళ్లేందుకు సిద్ధమైతే చంద్రబాబు నాయుడు వైకాపాశ్రేణులకు నోటీసులు ఇప్పించి వెళ్లకుండా చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రుక్మిణి, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త రవి, గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుదీకర్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్ ,కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, కనక, రాయుడు,డేనియల్ బాబు, చంద్రమౌళి, నాగరాజు, శ్రీరాములు, గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఆధునిక తెలుగు కవులల్లో జాషువాకు ప్రముఖ స్థానం: జెవివి

విశాలాంధ్ర-పులివెందుల: ఆధునిక తెలుగు భాషా కవులల్లో గుర్రం జాషువాకుకు ప్రముఖ స్థానం లభించిందని జనవిజ్ఞానవేదిక జాతీయ సమాచార కార్యదర్శి ఎస్ సనావుల్లా పేర్కొన్నారు. జాషువా జయంతిని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ సమకాలీన కవిత్వ ఒరవడియైన భాష కవిత్వ రీతి నుంచి పక్కకు ఒరిగి, సామాజిక ప్రయోజం ఆశించి రచనలు చేశారన్నారు.తక్కువ కులంగా భావించబడిన కులంలో జన్మించి, ఆ కారణంగా అనేక అనుమానాలు ఎదుర్కొన్నారని తెలిపారు.కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై జాషువా తిరగబడ్డారన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో గొప్ప కార్యక్రమాలు కూడా చేశారన్నారు. జాషువా రచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం కావాలని సనావుల్లా ఆకాంక్షించారు.

లడ్డు పవిత్రతను దెబ్బ తీసిన చంద్రబాబు - మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో ముఖ్యమంత్రి చంద్రబాబు లడ్డు పవిత్రతను దెబ్బ తీశారని వైసిపి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం మాజీ ఎమ్మెల్యే అద్వర్యంలో ఆలయాలలో పార్టీ శ్రేణులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నోరు తెరిస్తే అన్ని అబద్దాలే అని విమర్శించారు.కల్తీపై జగన్ మోహన్ రెడ్డి వాస్తవాలు ముందుంచడంతో చంద్రబాబు ఖంగు తిన్నారన్నారు. అనంతరాజుపేట తూర్పుపల్లి గ్రామంలోని సీతారాముల ఆలయంలో వైసిపి సీనియర్ నాయకులు పంజం సుకుమార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అకేపాటి రంగా రెడ్డి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామిరెడ్డి ధ్వజారెడ్డి,ఆదాం సాహెబ్, ముద్దలూరు సుబ్బరామరాజు, సిహెచ్ రమేష్ బాబు, మారెళ్ళ రాజేశ్వరి,రంగమ్మ,కంచర్ల రమణారెడ్డి,బి నాగరాజ,బండారు మల్లిఖార్జున, డివి రమణ, దమ్ము రఘు, గునిశెట్టి రమేష్, ఫారూఖ్, ఎడిక అంజి, పుత్తూరు సుధాకర్ రెడ్డి,కరీముల్లా తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

మాలల ధర్మ యుద్ధాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి పట్టణంలో అక్టోబర్ 6వ తేదీన జరిగే మాలల ధర్మ యుద్దాన్ని జయప్రదం చేయాలని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనం తెలియజేశారు. శనివారం రాయచోటి పట్టణంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ పట్టణంలోని ఎన్జీవోహోమ్‌లో మాలల యుద్ధ ధర్మం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు మాలలు దాని అనుభంద కులాలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతంచేయాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యరకమంలో పాల్గొన్నవారు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గుండా మనోహర్, వి కృష్ణమూర్తి, మాల విద్యార్థి సంఘం రాయలసీమ అధ్యక్షుడు మలతోటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్కాట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో క్రమశిక్షణ ఐక్యతా భావం

విశాలాంధ్ర-గాలివీడు: స్కాట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐక్యతా భావం పెంపొందుతాయని ప్రధానోపాధ్యాలు శ్రీనువాసులు పేర్కొన్నారు.శనివారం నూలివీడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్కాట్స్ అండ్ గైడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా స్కాట్స్ మాస్టర్ కరకోటి చంద్రశేఖర్ మాట్లాడుతూ స్కాట్స్ నందు చేరిన విద్యార్థులకు 2 సంవత్సరాలు శిక్షణా కార్యక్రమం, క్యాంపులు వుంటాయని , శరీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం అలవడుతుందన్నారు. అంతేగాక స్వచ్ఛందంగా సేవకార్యక్రమాల్లో పాల్గొని విశేష సేవలందించిన విద్యార్థులకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సర్టిఫికెట్లు, అవార్డుల ప్రధానం చేస్తారన్నారు. ఈ సర్టిఫికెట్ల ద్వారా జీఓ నం.27 ప్రకారం విద్యా,ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తారన్నారు. ఈకార్యక్రమంలో స్కాట్ మాస్టర్ బాలకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు ఫయాజ్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైయస్ జగన్ డిక్లేషన్‌పై ఎందుకు సంతకం చేయలేదు.. తూగుట్ల మధు

విశాలాంధ్ర-పులివెందుల : తిరుమల వెళ్లే అన్యమతస్తులు ఎవరైనా సంప్రదాయం ప్రకారం డిక్లరేషన్‌పై సంతకం చేయాలి, అటువంటి డిక్లరేషన్‌పై జగన్ ఎందుకు సంతకం చేయలేదని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి ప్రశ్నించారు. పులివెందుల పట్టణంలోని ఆయన స్వగృహంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.వైఎస్ కుటుంబ సభ్యులు ఏ మతమో చెప్పాలన్నారు. ఇంట్లో ఆడవాళ్లే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరుమలకు వెళ్లకుండా అడ్డుకున్నారన్నారు. ఒక మనిషి రెండు మతాలకు చెందిన చర్చి, వెంకటేశ్వర స్వామి ఆలయాలకు చైర్మన్లుగా ఎలా ఉంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమలకు వెళ్లే వైయస్ జగన్మోహన్ రెడ్డిని అడ్డుకోలేదని వాళ్ళ ఇంట్లోవాళ్లె వద్దన్నారని తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారు అన్నారు. కేవలం తిరుమలకు వెళ్తే అక్కడ డిక్లరేషన్ ఇస్తే వాళ్ల బండారం బట్టబయలు అవుతుందని తిరుమల దర్శనం రద్దు చేసుకున్నారు. చంద్రబాబును విమర్శించే నైతిక విలువలు జగన్మోహన్ రెడ్డికి లేవని ఆయన ధ్వజమెత్తారు.

ఫుడ్‌టెక్నాలజీలో స్వచ్ఛతాహి సేవలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల'లో "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాలు శనివారం కొనసాగాయి. ఇందులో భాగంగా 'పరిశుభ్రత' కార్యక్రమం నిర్వహించారు. కళాశాల జాతీయ సేవా పథకం రెండు యూనిట్ల విద్యార్థి వాలంటీర్లు కళాశాల ప్రధాన భవనం పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, కలుపు మొక్కలు, ఇతర వ్యర్థాలను తొలగించి శుభ్రం చేసారు. జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జయమ్మ, డాక్టర్ నివేదిత విద్యార్థి వాలంటీర్లు, కళాశాల ఇంచార్జి అసోసియేట్ డీన్ అరుణ, అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్, పీ.డి డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రసాద్ బాబుకు జరియా ఫౌండేషన్ ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి పట్టణంలో జరియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు దీప బ్లడ్ బ్యాంక్ సెంటర్‌లో నిర్వహించు రక్తదాన శిబిరం ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా శనివారం గాలివీడు రోడ్డు మార్గంలో వున్న టీడీపీ కార్యాలయంలో జరియా ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఆయన్ను కలిశారు. ముఖ్య అతిథిగా రావాలని వారి ఆహ్వానాన్ని ఆయన స్వాగతించి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని రామాలయంలో పూజలు

విశాలాంధ్ర-గాలివీడు: టీటీడీ లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించడంపై మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక కోదండ రామాలయంలో చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ వైకాపా నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలన్న వైకాపా నాయకులు,హామీల డైవర్షన్ కోసం ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం సరి కాదని హితవుపలికారు. ఈకార్యక్రమంలో పలువురు సర్పంచులు,ఎంపీటీసీలు,వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలను ఆకస్మిక తనిఖీచేసిన డిప్యూటీ డీఈఓ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండలంలోని పలు పాఠశాలలను ప్రొద్దుటూరు డిప్యూటీ డీఈఓ కృష్ణప్ప శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక మెయిన్ పాఠశాల జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణప్ప అధ్యాపకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు మధ్యాహ్నం అందించే భోజనాన్ని పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం ఆరగించారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లడ్డు పవిత్రతపై బురదజల్లడం తగదు - మాజీ ఎమ్మెల్యే సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రసాద లడ్డు పవిత్రతపై బురదజల్లడం కూటమి ప్రభుత్వానికి తగదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన మండల పరిధిలోని చిలమకూరులోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు లడ్డూపై చేసిన దుష్ప్రచార పాప ప్రక్షాళనకు ప్రత్యేక కార్యక్రమం జరుగుతోందన్నారు. శ్రీవారి ప్రసాద లడ్డూకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు తుంగా వెంకటరామిరెడ్డి, నిడిజువ్వి రాజారెడ్డి, జడ్పీటీసీ బాలయ్య, సాంబశివారెడ్డి, రామలింగారెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మన ఇల్లు -మన గౌరవం అవగాహన : మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - సంబేపల్లి : సంబేపల్లి మండలం నారాయణరెడ్డి గారి పల్లి లేఔట్ లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా శనివారం చేపట్టిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని గృహ నిర్మాణశాఖ వారి ఆధ్వర్యంలో లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అసంపూర్తిగా ఉండే ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన గృహములు నిర్మించుకోవాలని డిసెంబర్ 2024 తర్వాత వాటికి బిల్లులు చెల్లించరని అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తిచేయాలని హౌసింగ్ అధికారులు పేర్కొన్నారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి శివయ్య మాట్లాడుతూ ఈ నారాయణరెడ్డి గారి పల్లి లేఔట్ రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో ఉందన్నారు.లేఔట్‌లో మొత్తం 5668 లబ్దిదారులకు గృహాలు మంజూరవగా ఇందులో 3400 పైచిలుకు ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్నాయన్నారు.టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని దీని ద్వారా లబ్ధిదారులు వారికున్న సమస్యలను నాయకులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరణ దిశగాపరిష్కరించుకునేందుకు వీలుగా ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైనా మీ సమస్యలను చెప్పండి అని లబ్దిదారులను వారు కోరగా కొంతమంది లబ్ధిదారులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి లేఔట్‌లో ముఖ్యంగా ఎవరైనా అనారోగ్యం బారిన పడితే రాయచోటికి వెళ్లాలంటే చాలా కష్టంగా ఉందని దానికోసం ఇక్కడ హాస్పిటల్ నిర్మించాలని లబ్ధిదారులు కోరగా వెంటనే స్పందించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి మొదటగా నాలుగు గంటలు డాక్టర్ ఇక్కడ ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు.అనంతరం ప్రజల దగ్గర నుండి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో శివయ్య,జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి,ఉపాధి హామీ జిల్లా అధికారి, వాసుబాబు. మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ అధికారులు చంద్రశేఖర్, రమణయ్య మెప్మా, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నెలవారీ పదోన్నతులు చేపట్టాలి- 30 శాతం ఐ.ఆర్ ప్రకటించాలి

- నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు కొండూరు శ్రీనివాసరాజు డిమాండ్

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: స్కూల్ అసిస్టెంట్లకు ప్రధానోపాధ్యాయులుగా, జూనియర్ లెక్చరర్‌లగా, ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా ఇచ్చే నెలవారీ పదోన్నతులను వెంటనే చేపట్టాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు కొండూరు శ్రీనివాస్ రాజు డిమాండ్ చేశారు. శనివారం నోబుల్ టీచర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు లో భాగంగా మండలంలో పలు పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పిఆర్సి అమలులోనికి వచ్చేంతవరకు ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు.ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేసేందుకు అడ్డంకిగా ఉన్న 117 జీవోను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, నోబుల్ టీచర్ అసోసియేషన్ నాయకులు నల్లమల్ల రామాంజలు, రెడ్డన్న, ఓబుల్ రెడ్డి, కులశేఖర్ రెడ్డి, నాగేశ్వర, రెడ్డయ్య రాజు, మధుసూదన్ రెడ్డి, పేరయ్య, రామయ్య, రామానాయుడు, రాజేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బి.మఠం 51 పింఛన్లు నిలిపివేత

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని పంచాయతీలలో గ్రామాల వారీగా కొంతమంది పింఛన్లు దారులు వివిధ జిల్లాల పొందిన వివిధ రకాల సర్టిఫికెట్లతో కొన్ని సంవత్సరాల నుండి పింఛన్లను పొందిన 51 మందికి అక్టోబర్ 1 నుండి పింఛన్లను నిలిపివేస్తారు. గతంలో రెండుసార్లు వారి సర్టిఫికెట్లను సంబంధించిన అధికారులకు సమర్పించాలని సమాచారం. వారికి నోటీసులు జారీచేశారు. అధికారులను సంప్రదించకపోవడంతో ఒకటో తేదీ నుండి పింఛన్లు నిలిపివేత చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి, వెంగముని రెడ్డి పేర్కొన్నారు. మండలంలో వివిధ పంచాయతీల వారీగా ముడమాల పంచాయతీలో 15, పలుగురోళ్లపల్లె పంచాయతీ 14, మల్లెపల్లె పంచాయతీ12, గొడ్లవీడు పంచాయతీ2, సోమిరెడ్డి పల్లె పంచాయతీ2, నాగిశెట్టి పల్లె పంచాయతీ 2, రేకలకుంట పంచాయతీ1, నేలటూరు పంచాయతీ1, తొలగించడం జరిగిందన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల వారీగా సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్లకు ద్వారా వెరిఫికేషన్ చేశామని కొంతమంది వారి సర్టిఫికెట్లు అందించకపోవడంతోనే తొలగించామని ఆయన పేర్కొన్నారు.

గృహాలు వేగవంతం చేయాలి..మన ఇల్లు మన గౌరవం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని వివిధ పంచాయతీలలో హౌసింగ్ గృహాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హౌసింగ్ లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి, వెంగముని రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో పంచాయతీల వారీగా హౌసింగ్ అధికారులు ఇంజనీర్ అసిస్టెంట్లతో కలిసి హౌసింగ్ లబ్ధిదారుల పెండింగ్ లో ఉన్న గృహాలు వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీతో ఇందులో భాగంగానే బ్రహ్మంగారిమఠం మండలం పరిధిలో ఉన్న పంచాయతీల వారీగా పెండింగ్ లో ఉన్న హౌసింగ్ గృహాలు వేగవంతం చేయాలని, మన ఇల్లు మన గౌరవం ద్వారా గృహాలను నిర్మాణం చేయాలని లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని హౌసింగ్ ఏఈ, సత్య బాబు, కలసి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారి ఏవో,మల్లికార్జున రావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఇంజనీర్లు అసిస్టెంట్లతో హౌసింగ్ లబ్ధిదారులకు,పలు సూచనలను సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు డిసెంబర్ నాటికి హౌసింగ్ లబ్ధిదారులు గృహాలు పూర్తి చేసుకోవాలని చేసుకోవాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి పల్లె పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్ రావు, దస్తగిరి, రామ జ్యోతి, తోట్లపల్లె పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ఇంజనీర్ అసిస్టెంటులు, స్వాతి,సుధీర్ కుమార్ రెడ్డి, హౌసింగ్ అధికారి నాయక్ హౌసింగ్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి ప్రభుత్వంలో రామతీర్థంలో రాముని శిరచ్ఛేదం చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగన్ రెడ్డి ప్రభుత్వంలో దేవాలయాలపై దాడులు జరిగిన ఏకంగా రామతీర్థంలో రాముని శిరచ్ఛేదం చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా తీవ్రంగా దుయ్యబట్టారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొవ్వు పదార్థాలు కలిపిన నెయ్యిని దిగమతి చేస్తున్నారన్నది ల్యాబ్ రిపోర్ట్‌లో వాస్తవాలు తెలియ పరుస్తున్న కూడా సిగ్గు లేకుండా మాజీ ముఖ్యమంత్రి మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. దేవుని ముందర నిలబడే ధైర్యం కూడా ఆయనకు లేదు తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాలన్నది రాజ్యాంగం ఆయన హయాంలో బాబా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడిచాడు కేవలం ఆయన రాజ్యాంగం అమలు అయ్యిందని తెలిపారు. చంద్రబాబు ఎప్పుడూ ఆయన ఎవరి మనోభావాలను దెబ్బతీయకుండా అందరిని సమానంగా చూశారు జగన్ రెడ్డి కులాల మధ్య చిచ్చు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబశివారెడ్డి, ఆంజనేయ రెడ్డి, కొండ నాగరాజా, రఫీ, జావిద్, మట్లి శ్రీనివాసులు నాయుడు, రోఫా పాల్గొన్నారు.

సనాతన ధర్మం పటిష్టతకు దేవాలయాల పరిరక్షణ

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: సనాతనం గట్టి పడేలా.. భారతీయం ఉట్టి పడేలా దేవాలయాల పరిరక్షణ పరిఢవల్లేలా ధార్మికత్యం కల ప్రతి వ్యక్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ ఉన్నారు. రాయచోటిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు శనివారం జిల్లాలోని అన్ని దేవాలయాల అర్చకులు దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు సిబ్బందికి సనాతనం, భారతీయం,దేవాలయ పరిరక్షణ గురించి అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు అన్నమయ్య జిల్లా దేవదాయ శాఖ అన్నమయ్య జిల్లా అధికారి సి.విశ్వనాధ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ మాట్లాడుతూ అర్చకులు ఎగ్జిక్యూటివ్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలిసి భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఎగ్జిక్యూటివ్ అధికారి డివి రమణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ధూపదీప నైవేద్యాలకు కొరతగా ఉన్న దేవాలయాలు తమ ప్రతి పాదనలు జిల్లా కార్యాలయంలో సమర్పిస్తే నియమ నిబంధనల మేరకు రూ.5000 నుంచి ప్రస్తుత ప్రభుత్వం రూ.10000 ల వరకు ఇవ్వడం జరుగుతుంది.భక్తులు దేవాలయానికి వచ్చే విధంగా ప్రత్యేక ప్రణాళిక రచించి మంచి ఫలితాలు తెస్తాయని సమిష్టిగా తీర్మానించు కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు, గంగమ్మ దేవత దేవస్థానం ఈవో శ్రీనివాసులు, తంబళ్లపల్లి దేవాలయాల ఈవో మునిరాజ, భారత పురావస్తు శాఖ అధికారి రామాంజనేయులు విశ్రాంత తహసిల్దార్ ఎన్ జయన్న పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామీ.. చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:తిరుమల లడ్డు పవిత్రపై జరుగుతున్న వివాదం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపు మేరకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గ పరిధిలోని ఆలయాలలో వైసిపి నాయకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ఆలయాలలో వైసిపి కార్యకర్తలు, నాయకులు విరివిగా పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు కు మంచి బుద్ధి ప్రసాదించాలని పూజలు అభిషేకాలు నిర్వహించి ప్రార్థించారు. ఈ సందర్భంగా వైసిపి పాలనలో రాయచోటి కేంద్రంగా నిధులు తెప్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన ఆలయాల గురించి వారు వివరించారు.

కూటమి ప్రభుత్వం హిందూ ధర్మాన్ని పరిరక్షించే విధంగా ఉండాలి - ఎమ్మెల్సీ పి.ఆర్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం హిందూ ధర్మాన్ని పరిరక్షించే విధంగా ఉండాలని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వార్ధ రాజకీయాలు మానుకొని మంచి ఆలోచనలను చేసే జ్ఞానాన్ని ప్రసాదించాలని ఆ దేవ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరామని తెలిపారు.లడ్డు పవిత్రతను రాజకీయ దురుద్దేశంతో కావాలని అపార్ధాలాడి జంతువులతో జరిగిందని చెప్పడం సరైనది కాదన్నారు. కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్లుగా అసత్య ప్రచారం కోటమీ ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పురపాలక సంఘం లోని వల్లెలవారిపల్లి హౌసింగ్ లేఅవుట్ లనందు మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమం పైన శనివారంసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహా రెడ్డి హాజరయి హౌసింగ్ లబ్ధిదారులతో మాట్లాడారు. హౌసింగ్ లబ్ధిదారులు పలు సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకురాగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కమీషనర్‌తో పాటు టిడిపి పట్టణ అధ్యక్షుడు జి.వెంగలరెడ్డి, టీడీపీ నాయకులు మితకాయలురమణ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగన్ పై విమర్శలు అర్ధరహితం ..సర్పంచ్ జయశ్రీ

విశాలాంధ్ర -మైలవరం : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై విమర్శలు అర్ధరహితమని వద్దిరాల సర్పంచ్ జయశ్రీ అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని వద్దిరాల గ్రామంలో వున్న సుంకులాంబ అమ్మవారికి వైసీపీ నేతలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వైసీపీ నేతలు రామాంజనేయ యాదవ్, మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తోందాన్ని అందువల్ల ప్రజల ద్రుష్టి మల్లించడానికి తిరుపతి లడ్డు విషయం మాట్లాడుతున్నారని కూటమి ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్ని కులాల, మతాల వారిని గౌరవిస్తున్నారని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలనుండి తిరుమలకు వస్తున్నారని అప్పుడు లేని డిక్లరేషన్ ఇప్పుడు ఎందుకు వచ్చిందో కూటమి నేతలు తెలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కేసీ కాలువలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధిలోని కూనవారిపల్లె పంచాయతీ సీతానగరం గ్రామానికి చెందినకల్లూరి నాగేంద్ర (40) ప్రమాదవశాత్తు కాలువ నీటిలో పడి మృతి చెందాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం గురువారం రాత్రి సీతానగరం గ్రామ సమీపానగల పొలం దగ్గరికి వెళ్లిన నాగేంద్ర తిరిగి రాకపోగా శుక్రవారం ఉదయం నాగేంద్ర మొబైల్ కేసీ కాలువ కట్టపైన కనిపించడంతో కాలువలోనూ పరిసరాల్లోనూ ఎంత వెతికినా కనిపించకపోవడంతో శనివారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో నాగేంద్ర భార్య ఫిర్యాదు చేసిందన్నారు. శనివారం మధ్యాహ్నం తర్వాత పొలాలకు వెళ్తున్న రైతులకు పాటిమీద పల్లె సమీపంలో కేసీ కాలువ స్లూయిస్ వద్ద నాగేంద్ర మృతదేహం గుర్తించి బంధువులకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని నాగేంద్ర మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మోహన్ తెలిపారు.

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం :సీపీఐ జిల్లా కార్యదర్శి జి. చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని హొచిమిన్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ గాలి చంద్ర పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్ 1907సెప్టెంరులో28 న లాహెూర్ సమీపంలోని బంగా అనే గ్రామంలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించారని, జాతీయ భావాలు, పోరాట సాంప్రదాయం కలిగిన కుటుంబం సర్దార్ భగత్ సింగ్ ది అని అన్నారు. బ్రిటిష్ వలస దారుల దోపిడీ పరిపాలనను పారదోలి భారతదేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన జాతీయ ఉద్యమంలో అనేకమంది బలిదానాలు చేశారని, అందులో విప్లవ విద్యార్థి యువజనులు తమ ప్రాణాలను తృణప్రాయం అర్పించారని, జైళ్లను, లాఠీలను, తూటాలను, ఉరికంబాలను చిరునవ్వులతో ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ విప్లవ ధ్రువతారని కొనియాడారు. బ్రిటిష్ పాలన పోవడమే కాదు ఒక మనిషిని వేరొక మనిషి దోచుకొనుటకు వీలులేని న్యాయ సమ్మతమైన సాంఘిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థ కావాలని భగత్‌సింగ్ అతని అనుచరులు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నార న్నారు. బిజెపి ప్రభుత్వం హిందూ రాజ్య స్థాపనకు కంకణం కట్టు కుందని దళితులపై, ఆది వాసులపై, మహిళలపై, ముస్లిం మైనార్టీలపై ,హిం దూ మతోన్మాద దాడులు పెరిగిపోయాయని, కులాలు, మతాలు ప్రాంతాల మధ్య విభజనలు సృష్టిస్తూ తినే తిండిపై, కట్టుకునే బట్టపై ఆంక్షలు విధిస్తున్నారని మౌలిక అంశాలను నేలమట్టం చేసే బుల్డోజర్ సంస్కృతిని నరేంద్ర మోడీ, అమిత్ షాలు అమలు పరుస్తూ, లౌకిక విలువల్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు, నగర అధ్యక్ష కార్యదర్శులు అకిరానంద్, బి తేజ, చంద్ర అరుణ్ శమంత సల్మాన్ రాజేష్ అశోక్ రెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయలేక బాబు లడ్డు రాజకీయం :ఎమ్మెల్యే ఆకేపాటి

విశాలాంధ్ర -రాజంపేట: ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఒకటి కూడా అమలు చేయలేక చంద్రబాబు నాయుడు అత్యంత పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రాన్ని అపహాస్యం చేస్తూ లడ్డూ రాజకీయం చేస్తున్నాడని రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన పట్టణ శివారులోని యల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల అనంతరం పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేపాటి మాట్లాడుతూ విజయవాడలో సంభవించిన వరదలకు జగన్మోహన్ రెడ్డి కారణమని నిందలు వేయడం హాస్యాస్పదమని అన్నారు. ఇచ్చిన హామీలలో ఒకటి కూడా నెరవేర్చుకున్న ప్రజలను నిట్ట నిలువునా మోసం చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మరి రవి, సౌమిత్రి, మున్సిపల్ కౌన్సిలర్ నవీన్ కుమార్,వడ్డే రమణ,జెసిబి సుబ్బారెడ్డి, విశ్వనాథరెడ్డి, పెనిగలపాటి పెంచలయ్య నాయుడు, మహిళా నాయకురాలు మిరియాల సురేఖ, వైసీపీ నాయకులు సత్యాల రామకృష్ణ, దాసరి పెంచలయ్య పాల్గొన్నారు.

తిరువెంగళ నాథ స్వామి గుడిని నిర్మించండి



విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని గువ్వల చెరువు ఘాట్ రోడ్డు లోని కోనేటికోనలో వెలసిన శ్రీ తిరువెంగళనాథ స్వామి (వేంకటేశ్వర స్వామి) గుడి నీ ఇక్కడ నిర్మిస్తే పర్యాటక కేంద్రంగా మారుతుందని గువ్వల చెరువు కోదండ రామస్వామి ఆలయ చైర్మన్ చీకట దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం ఆయన గువ్వల చెరువులో విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ ఈ గుడి 1445. 1522 సం.లో విజయనగర రాజులు ప్రౌడ దేవరాయలు. మరియు శ్రీ కృష్ణ దేవరాయలు.నిత్య వైవేధ్యాలకు, ఆలయ నిర్వహనకు కడపన పల్లె అనే గ్రామాన్ని కావలి సుంకం ధారపోసి ఇచ్చినట్లుగా శాసనాలలో ఉన్నదని ఆయన అన్నారు. గువ్వల చెరువులో ఇటీవల ప్రజాదర్బార్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి వచ్చినప్పుడు తాము. గ్రామ ప్రజలు తిరువెంగళనాద స్వామి ఆలయాన్ని నిర్మించుకోవాలని ఫిర్యాదు చేశారన్నారు. పాలకొండల చుట్టూ గ్రామాలు ప్రతి శనివారం ఇక్కడ ప్రజలు వస్తు ఉంటారని అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో ఆదినేని నాగార్జున, చీకటి హరిప్రసాద్. సహాయ ఆడిటర్ అధికారి చెరసాల వెంకట రమణ ప్రజలు పాల్గొన్నారు.

సుంకలమ్మ ఆలయం దగ్గర వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - కమలాపురం : కమలాపురం నగర సుంకలమ్మ ఆలయ సమీపంలో గంజాయి విక్కరిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు సిఐ. కె .రోషన్ తెలిపారు. సోమేశ్ నాగార్జున అనే వ్యక్తి తో పాటు గంజాయి 11:30 కేజీలు గంజాయిని స్వాధీన పరుచుకున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి పైన కడప. మైదుకూరు. పోలీస్ స్టేషన్ పరిధిలోను ఇప్పటికే కేసులు నమోదు ఉన్నాయన్నారు సి.ఐ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు అధిక మొత్తంలో డబ్బులు అందించడం సరికాదన్నారు. యువకులు విద్యార్థులు వారి యొక్క వ్యక్తిగతం విద్యార్థులకు తల్లిదండ్రులు తప్పనిసరి గమనించాల్సిన విషయం ఎంతో ఉందన్నారు యువకులు విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును మత్తు పదార్థాలకు నాశనం చేసుకోకూడదని బంగారు భవిష్యత్తుకు బాట వేసేలా యువకులు విద్యార్థులు ఉండేలా చూడాల్సిన అవసరం తల్లిదండ్రులపై ఎంతో ఉందన్నారు అనంతరం కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు అని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక సమస్యలను సంబంధిత ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియపరచి, వాటిని పరిష్కరించుకునే దిశగారాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గుర్తించిన సమస్యలను జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి, అటు తర్వాత నగర మున్సిపల్ కమిషనర్ దృష్టికి, తీసుకపోనున్నామని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆర్‌సిపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన నగర విస్తృత సమావేశం, కామ్రేడ్ మడగలం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించామని, ఇందులో ప్రధాన అంశాలు భావన టౌన్షిప్ అక్రమాలు, నగరంలోని స్థానిక సమస్యలను కలెక్టర్, ఎమ్మెల్యే, కమిషనర్ కు వినతులు, పాత కడప దళిత రైతుల భూ సమస్యపై ప్రత్యక్ష పోరాటం, తదితర అంశాలపై చర్చించామని రవిశంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సిద్ధిరామయ్య, మక్బూల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు, లక్ష్మీదేవి, చాపల సుబ్బరాయుడు, బాల చెన్నయ్య, కాసిం, శ్రీనివాస్ రెడ్డి, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు,రాజు, వెంకటేశు, ఓబులేసు, రైతు సంఘం నాయకులు ప్రతాపరెడ్డి, మునిరెడ్డి, నాయకులు రవి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌గా రెస్కో చైర్మన్‌గా రవీంద్రారెడ్డి ఎనలేని సేవలు

విశాలాంధ్ర - సుండుపల్లె : పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని సర్పంచ్ గా రెస్కో చైర్మన్ గా స్వర్గీయ రవీంద్రారెడ్డి ప్రజలకు ఎనలేని సేవలందించారని 22వ వర్ధంతి సందర్భంగా మిన్నంరెడ్డి కృష్ణారెడ్డి జూనియర్ కళాశాలలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వై జయమ్మ,వారి తనయుడు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,ద ఆరిజన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బరాజు లు మాట్లాడుతూ అనునిత్యం మండల ప్రజల కోసం ఆలోచించే మనిషిగా అజాతశత్రువుగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నరన్నారు. మండలంలోని గ్రామాలు అంధకారంలో ఉంటే రెస్కో చైర్మన్గా ప్రమాణం చేసినప్పుడు నుండి వెలుగులు నింపిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మిన్నంరెడ్డి గంగిరెడ్డి, రెడ్డిచెర్ల ధనుంజయ, కళాశాల ప్రిన్సిపల్ శైలజ, యర్రపురెడ్డి ఆనందరెడ్డి,సర్పంచ్ రామా జయచంద్ర, వైసిపి మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి,రెహమాన్ ఖాన్, శారద స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివకుమార్ రెడ్డి,పీడీ నాగార్జున, నాగేశ్వర,మస్తాన్‌పాల్గొన్నారు.

భక్తుల మనోభావాలు దెబ్బ తినకూడదు..వైసీపీ నేతలు

విశాలాంధ్ర - చెన్నూరు : భక్తులు మనోభావాలు దెబ్బ తినకూడదన్న ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి నరేన్ రామాంజల్ రెడ్డి ఆదేశానుసారం చెన్నూరులోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి (కోట్ల స్వామి) దేవాలయంలో గుమ్మల సాయికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామికి 101 టెంకాయ కొట్టారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో పేరు ప్రఖ్యాతలుగాంచినదని లడ్డు వివాదంలో టిడిపి నేతలు చేసిన వ్యాఖ్యలు భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ తప్పు చేసిన వాళ్ళను కఠినంగా శిక్షించాలని మేము కూడా కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జీఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, టీఎన్ చంద్రారెడ్డి, గుమ్మల శివారెడ్డి, తుమ్మల రవీంద్రారెడ్డి (మెడికల్ రవి) తదితరులు పాల్గొన్నారు.

ఏ పార్టీ అయినా భూ స్థాపితం తప్పదు:రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పవిత్రమైన వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం లడ్డులో కల్తీ నెయ్యి వాడిన అది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అయినా, తెలుగుదేశం పార్టీ అయిన అది ఏ పార్టీ అయినా భూ స్థాపితం కాక తప్పదని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు పట్టణంలోని బొల్లవరంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రక్షాళన పూజ కార్యక్రమం అనంతరం రాచమల్లు పత్రికల వారితో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానము ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిందన్నారు. అలాంటి తిరుమల తిరుపతి దేవస్థానంకు చెందిన ప్రసాదం లడ్డును జంతువుల కొవ్వు కలిసిందని కలుషిత రాజకీయం చేయడం టీడీపీకే చెల్లిందన్నారు. చంద్రబాబు నైజాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామికి సైతం రాజకీయాలకు వాడుకోవడం ఏమిటని ప్రశ్నించారు. తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు వాడిన ఏ పార్టీ అయినా సునామిలా కొట్టుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు చిప్పగిరి ప్రసాద్, మారుతీ ప్రసాద్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా శనివారం ఫ్రెషర్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వి రవి కిరణ్ సైంటిస్ట్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సామాజిక పరిస్థితులు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని, అలాగే వివిధ రకాల ఉపాధి అవకాశాల గురించి విశదీకరించారు. కళాశాల డైరెక్టర్ డా.ఎస్ రామలింగారెడ్డి నూతన విద్యార్థులకు స్వాగతం పలికి కళాశాలలో ఉన్న సదుపాయాలను వినియోగించుకోవాలని చెప్పారు. అలాగే ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్ రామ్మోహన్ రెడ్డి ప్రెసిడెంట్ ఎం నాగమల్లారెడ్డి , ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ఎం రామ్మోహన్ రెడ్డి , ఆర్ రవీంద్రనాథ్ రెడ్డి , ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

యువత భారత నౌకా దళంలో చేరాలి

ఎన్‌సిసి ఆధ్వర్యంలో ప్రపంచ సముద్రయాన దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లె: వాల్మీకిపురం స్థానిక పి.వి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిత్తూరు 35వ ఆంధ్రా బెటాలియన్ ఎన్.సి.సి. వారి ఆధ్వర్యంలో ప్రపంచ సముద్రయాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి హెచ్ఎం. వెంకట రమణప్ప మాట్లాడుతూ భారతదేశం ద్వీపకల్ప దేశమని, సముద్రతీర ప్రాంతం ఎక్కువగా ఉందని, మన నౌకాదళం ప్రపంచంలో ఉత్తమంగా ఉందని అన్నారు. ఎన్‌సిసి విద్యార్థులకు ప్రత్యేక రిజర్వేషన్ కూడా ఉందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కేర్ టేక్ ఆఫీసర్ రవీంద్ర రెడ్డి, ఎన్‌సిసి క్యాడట్స్ పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడుకు సద్బుద్ధి కలగాలని కోటలో పూజలు

విశాలాంధ్ర-గుర్రమకొండ: మండల వైఎస్సార్సీపీ నాయకులు మాజీ ఎం ఎల్ ఎ చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను మంట కలుపుతూ పవిత్రమైన తిరుమల లడ్డు విషయంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద లేని నిందలు మోపుతూ అసత్య కథనాలు ను ప్రచారం చేస్తూ కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సబ్బుద్ధి ప్రసాదించాలని గుర్రంకొండ వైఎస్ఆర్సిపి నాయకులు కోటలోని వినాయకుడు ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు అప్పల్లా అలియాస్ యోగేంద్ర మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవి నాయక్ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకూడదు

విశాలాంధ్ర- పీలేరు : ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకూడదని కోర్ స్వచ్ఛంద సంస్థ అవుట్ రీచ్ వర్కర్ కె. రాజమ్మ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెచ్ఐవి/ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ,కోర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా? ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం పీలేరు భారతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాల నందు మీకు తెలుసా...? హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుందిఅనే వాటిపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కోర్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది అవుట్ రీచ్ వర్కర్ కె. రాజమ్మ, పీర్ ఎడుకేటర్ యస్. షర్మిల, కళాశాల సిబ్బంది ప్రిన్సిపల్ యస్. జాఫర్ వలీ, యమ్.భాస్కర్, యమ్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసీపీ కౌన్సిలర్ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 39వ వార్డు కౌన్సిలర్ చింపిరి అనిల్ కుమార్ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో వైకాపా కౌన్సిలర్ చింపిరి అనిల్ కుమార్ టీడీపీలో చేరిన అనంతరం ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో జరుగుతున్న అభివృద్ధి చూసి వైఎస్సార్‌సీపీకి చెందిన కౌన్సిలర్లు టీడీపీలో చేరుతున్నారన్నారు. జగన్ నియంతపాలనకు చంద్రబాబు ప్రజాస్వామ్య పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మరి కొంతమంది కౌన్సిలర్లు టీడీపీ వైపు చూస్తున్నారని అన్నారు. మరి కొందరు కౌన్సిలర్లు త్వరలో చేరుతున్నారన్నారు. తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు కలిసినది గత పాలకుల పాపమేనన్నారు. లడ్డా వివాదంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ దేశవ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వర స్వామి భక్తులకు మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రయత్నం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవి సుధాకర్ రెడ్డి, వీఎస్ ముక్తియార్, టౌన్ బ్యాంక్ అధ్యక్షులు బొగ్గుల సుబ్బారెడ్డి, మురలీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం భగవత్ స్వరూపం: చల్లా రాజగోపాల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అన్నదానం భగవత్ స్వరూపం అనే ఆశయంతో అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభిం చామని టిడిపి బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నారు. శనివారం సంధర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద ఆయన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

డిక్లరేషన్‌కు భయపడిన జగన్

పి.మునిశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శ్రీవారి దర్శనానికి హిందువులతో పాటు అన్య మతస్థులు ఎందరో తిరుమలకు వస్తుంటారని, ఈ పద్ధతి ప్రకారమే టిటిడి ఈఓ కూడ డిక్లరేషన్‌పై సంతకం చేయాల్సిందిగా చెప్పారని కానీ జగన్‌మోహన్ రెడ్డి శ్రీవారి దర్శణానికి పోతే డిక్లరేషన్‌పై సంతకం చేయాల్సివస్తుందని తిరుమల పర్యటన రద్దు చేసుకొని ప్రభుత్వంపై నిందలు మోపడం సరికాదని కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆయన చాపాడులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడటం చూస్తుంటే శ్రీవారిపై విశ్వాసం లేక ఇదేమి హిందూయిజం అని దేశాన్ని, మతాన్ని తప్పుపడుతూ మాట్లాడటం సరికాదన్నారు.

చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించు స్వామి

విశాలాంధ్ర-పీలేరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సద్బుద్ధి ప్రసాదించు స్వామి అని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు. శనివారం పీలేరు మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి అధ్వర్యంలోతిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను మంట కలుపుతూ పవిత్రమైన తిరుమల లడ్డు విషయంలో ఆనాటి వై.యస్.ఆర్ ప్రభుత్వం మీద, మాజీ ముఖ్య మంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి మీద లేని నిందలు మోపుతూ అసత్య కథనాలను ప్రచారం చేస్తూ కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి సద్బుద్ధి ప్రసాదించాలని వాల్మీకిపురం పట్టణం నందు గల పట్టాభి రామస్వామి దేవాలయం నందు వైకాపా నాయకులు మరియు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఫీవర్ సర్వే పరిశీలన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని వైఎంఆర్ కాలనీ, గాయత్రీ నగర్ నందు జరుగుతన్న ఫీవర్ సర్వేను డీఎంహెచ్ఓ డాక్టర్ శాంతికళ, మనోరమలు సర్వే ఎలా చేస్తున్నారని పరిశీలించారు. కూలర్లు, తొట్లు పరిశీలించి లార్వా లేకుండా ప్రతి ఇంటిని చూడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ వెంకటరెడ్డి, డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, డాక్టర్ హిమబిందు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసి వరద సహాయం

చెక్కును అందజేసిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రవీణ్‌కుమార్ రెడ్డి శనివారం నాడు కుటుంబ సమేతంగా కలిశారు. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రికి విజయవాడ వరద సహాయార్థం రూ. 2,50,000 చెక్కును అందజేశారు. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబుతో ప్రవీణ్‌కుమార్ రెడ్డితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

అనాధకు అంత్యక్రియలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో గుర్తు తెలియని వ్యక్తి మరణించిన 3 రోజులు గడిచిన బంధువులు రాకపోవడంతో అంత్యక్రియలు చేయడానికి పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్ రావును సంప్రదించారు. ఆయన వెంటనే స్పందించి శనివారం సాయంత్రం 5:00గంటలకు హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్ర, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ, సుమన్ బాబు, రమేష్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయంలోని వృధ్ధులకు సహాయం చేయదలసిచన దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపతి బాల కృష్ణమూర్తి అధ్యక్షతన గుర్రం జాషువా జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆ ముఖ్య అతిథిగా కె వెంకటపతి తెలుగు భాషా పరిరక్షణ సమితి కార్యవర్గ సభ్యుడు రిటైర్డ్ హెడ్మాస్టర్ పాల్గొని ఆయన విలువలను ఆయన పేదరికాన్ని దళిత వర్గానికి చెందిన ఒక దళితుడైన వ్యక్తి ఉన్నత శిఖరాల కు ఎక్కి అత్యున్నతమైన సాహిత్య విలువలు కావ్యాలు రచించాడని సెలవిచ్చాడు. తెలుగు అధ్యాపకుడు తాళంబేడు సాయిశంకర్ రెడ్డి గుర్రం జాషవ సాహిత్య పతనం గావించారు. విద్యార్థులు అయన పద్య సాహిత్యం పట్ల కారాటాలద్వానులతో కళాశాల మారుమోగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో గుర్రం జాషవ ఒక నూతన ధోరణి లో అనేక సాహిత్య గ్రంథాలూ, పద్యాలు, ఒక వెలుగును తెచ్చాయన్నారు. వెంకట్పప్పతి కి శాలువా పూలమాలతో సత్కరించారు.గుర్రం జాషవ జయంతి లో విద్యార్థులు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా ఉండాలి

అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి -ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ బూతులు ఏర్పాటు చేయాలి- సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె నియోజకవర్గంలో పారదర్శకంగా ఓటర్ల జాబితా ఉండాలన్న లక్ష్యంతో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ల జాబితా నమోదు, తొలగింపులపైన చర్చించిన మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ తెలిపారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఓటర్ల జాబితా ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో 2,66,800 ఓటర్లు ఉన్నారని, వీరిలో 2,66,208 మందిని సర్వే చేయడం జరిగిందన్నారు. మిగిలిన వారు అందుబాటులో లేకపోవడంతో వారి వివరాలు సేకరించలేకపోయామన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాలను మార్చాల్సిన అవసరం ఉందని,వాటిలో 37,72 బూతులు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా 1500 ఓటర్లకు పైబడి ఉన్న పోలింగ్ బూత్ ను రెండు బూతులుగా చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నుండి నియోజవర్గ కార్యదర్శి కె మురళి మాట్లాడుతూ చంద్ర కాలనీలో నాలుగు పోలింగ్ బూతులు ఉన్నాయని అయితే అక్కడ ఉన్నవారికి స్థానికంగా ఉన్న పోలింగ్ బూతు లో కాకుండా మరో ప్రాంతంలో ఓటు ఉండడం, వేరే ప్రాంతాల్లో ఉన్న వారికి చంద్రాకాలనీ లోని పోలింగ్ బూతులో ఓటు ఉండడంతో ఇక్కడి వారు అక్కడికి పోలేక,అక్కడి వారు ఇక్కడికి రాలేక చిక్కులు వస్తున్నాయన్నారు. దీనివల్ల పోలింగ్ శాతం కూడా తగ్గతోందని ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. నివాస ప్రాంతాల్లో ఉన్న వారికి ఆ ప్రాంతంలోనే పోలింగ్ బూతు కేటాయిస్తే ఓటర్లకు అనుకూలంగా ఉండడంతో పాటు ఓటు శాతంకూడా పెరుగు తుందని సూచించారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఈ విషయాన్ని పరిశీలించి తగు పరిష్కారం చేద్దామన్నారు. ఓటర్లు సైతం చిరునామా మారే క్రమంలో బిఎల్ఓ లను సంప్రదించి ఓటరు కార్డులో మారిన అడ్రస్ ను చేర్చుకుంటే వారికి ప్రాంతంలోనే ఓటు హక్కు కల్పించే విధంగా జాబితాలో మార్పులు చేపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం శ్రీనివాసులు, కాంగ్రెస్ నుంచి రెడ్డి సాహెబ్, టిడిపి నుంచి బాలు స్వామి, జనసేన నుంచి జంగాల శివరామ్, బిజెపి నుంచి భగవాన్,ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు, మదన పల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీర్‌గా చెన్నకేశవ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ ఇంజనీర్‌గా చెన్నకేశవ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. కడప కార్పొరేషన్‌లో పనిచేస్తున్న చెన్నకేశవ రెడ్డి బదిలీపై ప్రొద్దుటూరుకు వచ్చారు. మున్సిపల్ ఇంజనీర్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఏసీపీగా నాగరాజు శనివారం బాధ్యతలు తీసుకున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర- రామ సముద్రం: పర్యావరణాన్ని పరిరక్షించు కుందామని ఇది అందరి బాధ్యత అని మండల విద్యాశాఖ అధికారిని హేమలత రామసముద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు స్థానిక తూర్పు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత తెలిపారు శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధానోపాధ్యాయురాలు కే హేమలత ఆధ్వర్యంలో విద్యార్థులు అందరూ సీడ్ బాల్స్ ను తయారు చేశారు. బంక మట్టితో ఉండలు చేసి దానిలో వేప,కానుగ చింత విత్తనాలను మట్టి ఉండలలో ఉంచి గుండ్రంగా విద్యార్థులచే చేయించి ఆ ఉండాలని ఆరబెట్టి పరిసర ప్రాంతాలలో గుట్టలలో చల్లడం ద్వారా వర్షం పడినప్పుడు విత్తనాలు భూమిలోకి వెళ్లి మొలకెత్తుతాయి. దీని ద్వారా చెట్లను పెంచి పర్యావరణాన్ని రక్షించవచ్చు అని తెలిపిరి కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు వాసవి క్లబ్ సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి వలసలు

టీడీపీలో చేరిన శివజ్యోతి, కుతుబుద్దీన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో అభివృద్ధిని కాంక్షించి తెలుగుదేశం పార్టీలో 33వ వార్డు కౌన్సిలర్ శివజ్యోతి మరియు కుతుబుద్దీన్‌లు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేశారు. శనివారం సాయంత్రం స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో ఏర్పాటుచేసిన సభలో కౌన్సిలర్ శివజ్యోతి, కుతుబుద్దీన్ మరియు వారి అనుచరులకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు రాష్ట్రాభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని అన్నారు. ప్రొద్దుటూరు అభివృద్ధి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగినప్పుడు వార్డులలో అభివృద్ధి కోసం కౌన్సిలర్లు టీడీపీలో చేరడం, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, బద్వేలు శ్రీనివాసులు రెడ్డి, బచ్చల ప్రతాప్ పాల్గొన్నారు.

సిఎస్ఆర్ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర- పీలేరు : పీలేరులోని సిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో బెంగళూరుకు చెందిన ఫస్ట్ సోర్స్ కంపెనీ లిమిటెడ్ శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో 96 మంది పాల్గొనగా వివిధ దశలలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 13 మంది ఎంపికైనట్లు సిఎస్ఆర్ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఎన్నికైన అభ్యర్థులకు హెచ్ ఆర్ మేనేజర్ సుమిత్ ఝానియామక ఉత్తర్వులు అందజేశారు. ఎంపికైన అభ్యర్థులకు మూడు లక్షల వార్షిక వేతనం అందుతుంది. 2025 జులైలో ఉద్యోగంలో చేరే విధంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ మేనేజర్ సుమిత్ ఝా, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, సిఎస్ఆర్ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ లావణ్య,అధ్యాపకులు పాల్గొని ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులను అభినందించారు.

మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి డాక్టరేట్

విశాలాంధ్ర-మదనపల్లె: అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - డేటా సైన్స్ విభాగము లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఎం. కిరణ్ కుమార్ కు వెల్లూరు లోని వెల్లూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము నుంచి పీహెచ్‌డీ పట్టా లభించింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఆటోమేటెడ్ లూంగ్ నోబుల్ క్లాసిఫికేషన్ త్రో డీప్ లెర్నింగ్ అప్రోచెస్ విత్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ పై అక్కడే పనిచేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ ఆంథోనీరాజ్ ఎ పర్యవేక్షణలో చేసిన పరిశోధనను గాను డాక్టరేట్ ను అందించినట్లు ఆయన అన్నారు. ఎం. కిరణ్ కుమార్ ను కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ తదితరులు అభినందనలు తెలియజేసారు.

ఉచిత దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని చెంబ కూరు గ్రామంలో శనివారం మదనపల్లికి చెందిన యశ్వంత్ డెంటల్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 70 మంది పరీక్షలు చేయించుకున్నట్లు దంత వైద్యులు డాక్టర్ యశ్వంత్ తెలిపారు వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు.

రేబిస్‌ని అంతం చేద్దాం జీవితాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర- పీలేరు: కుక్క కాటు ద్వారా సంక్రమించే రేబిస్ వ్యాధి ప్రాణాంతకం, కానీ తక్షణ చికిత్సతో నివారించ దగినదని తలుపుల పి. హెచ్.సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్.రమేష్ రెడ్డి అన్నారు.శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవంసందర్భంగా తలుపుల జెడ్ పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాన మరియు ర్యాలీ కార్యక్రమాలు వారి సిబ్బందితో కలిసి నిర్వహించారు.రేబిస్ వ్యాధి దాని విస్తృతి,వ్యక్తిపై దాని చెడు ప్రభావం,ముందస్తు నివారణ చర్యలు గుర్చి జనాల్లో అవగాహన కల్పించడమే ఈ రోజు యొక్క ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, హెడ్మాస్టర్ మరియు టీచర్స్ పర్యవేక్షకులు కృష్ణయ్య,నాగవేణి,ఆశా కార్యకర్తలు విద్యార్థుల పాల్గొన్నారు.

లడ్డు విశిష్టతను దెబ్బతీసేలా టిడిపి విధానాలు

విశాలాంధ్ర- మదనపల్లె : పవిత్రమైన తిరుమలలో లడ్డు ప్రతిష్టను దెబ్బతీసే విధంగా టిడిపి విధానాలు ఉన్నాయని, సీఎం చంద్రబాబుకు వెంకటేశ్వర స్వామి మంచి బుద్ధిని ప్రసాదించాలని అన్నమయ్య జిల్లా,మదనపల్లె శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డూ విశిష్టతను దెబ్బతీసేలా రాజకీయ దుర్బుద్ధితో చంద్రబాబునాయుడు చేసిన వాఖ్యలకు నిరసనగా వైఎస్సార్సీపీ శ్రేణులు ఆలయంలో పూజలు నిర్వహించి ఆయన పాపం ప్రక్షాళన జరగాలని కోరుకున్నామని తెలియజేశారు.భారీ ఎత్తున గ్రామాలు,పట్టణాలు,నగరాల్లో పార్టీ కార్యకర్తలు,నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.ఇప్పటికైనా సిఎం చంద్రబాబునాయుడు బుద్ధి మారాలని రాజకీయాల కోసం దేవున్ని వాడుకోవడం వదిలేసే ప్రజలకు ఇచ్చిన హామీలకు న్యాయం చేయాలని వివరించారు.సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజల దృష్టి మరిలించ దానికి సీఎం చంద్రబాబు ఈ పన్నాగం పన్నారన్నారు.ఈ కార్యక్ర మానికి నియోజకవర్గ నుంచి కార్యకర్తలు నాయకులు అభిమానులు వచ్చినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి,కౌన్సిలర్లు సుగుణ ఆంజనేయులు,వెంకట శివారెడ్డి,బొమ్మాడి రామకృష్ణారెడ్డి,గిరిజా సాయిశేఖర్ రెడ్డి,అనంత మునిశేఖర్,రజిని నరేంద్ర,ఈశ్వర్ నాయక్, మాధవరెడ్డి,నాగరాజ,మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు మరియు వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ టూర్‌తో సాంకేతిక పరిజ్ఞానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విద్యార్థులకు తరచూ ఇండస్ట్రియల్ టూర్, టాలెంట్ టెస్టులు నిర్వహించడం ద్వారా వారిలోని సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారిలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించవచ్చునని బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 9,10వ తరగతి విద్యార్థులను ఇక్కడి ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు ఇండస్ట్రియల్ టూర్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ప్రసాద్, అప్పలనాయుడు ఐటీఐ ద్వారా పొందే అవకాశాలు, కోఫా కోర్సు ద్వారా చేకూరు ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వృత్తి విద్యా ఉపాధ్యాయులు తుపాకుల చంద్ర ఓబుల్‌రెడ్డితో పాటు జనార్ధన్, గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయడానికి అధికారుల కృషి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు, జిల్లా హౌసింగ్ అధికారి, రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నిదియాదేవి, హౌసింగ్ ఇఇ మురళి ఆధ్వర్యంలో మండలంలో ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయడానికి శనివారం లే ఔట్ కాలనీలకు స్పెషలాఫీసర్లు ఎంపిడిఓ జాషువా, ఇరిగేషన్ ఎఇఇ రాజన్న,డిఎల్ డిఓ శ్రీనివాసమూర్తి, హౌసింగ్ ఎఇ కె మురళీకృష్ణ తదితరులు క్షేత్రస్థాయికి వెళ్లి నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. బిబిఎల్ 563, బిఎల్ 295, ఆర్ఎల్ 254, ఆర్ సి 74 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని అధికారులు తెలిపారు.మండల పరిధిలో అన్ని లే ఔట్ కాలనీలోను మరియు సొంతంగా ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి మనఇల్లు మనగౌరవం అనే నినాదంతో సచివాలయం పరిధిలో కాలనీల వద్ద అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.ఇల్లు కట్టుకునేలా లబ్ధిదారులను ప్రోత్సాహించారు.

తూర్పు గుట్టల్లో ఎర్రమట్టి దొంగలు..?

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలం వైకోడూరు గ్రామ సరిహద్దు ప్రభుత్వ బంజరు గుట్ట భూముల్లో సోమవారం వైకాపా దొంగలు పడ్డారు. పలువురు దోపిడీదారులు అక్కడి నుండి తమ టిప్పర్ల ద్వారా ఎర్రమట్టి, గ్రావెల్ ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమంగా తరలించుకుపోతున్నప్పటికీ వీరి దోపిడీకి అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఏ కారణం చేతనో పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం నెల రోజుల నుండి కొనసాగుతోంది. గత పది రోజుల క్రితం స్థానికుల ఫిర్యాదులు, పత్రికల్లో వరుస కథనాలు, విజిలెన్స్ అధికారుల తనిఖీల నేపథ్యంలో పది రోజుల క్రితం ఈ దందాకు తాత్కాలిక విరామం ప్రకటించిన సదరు దొంగలు తిరిగి సోమ వారం నుండి నవ్విపోదురు గాక నాకేటి సిగ్గన్న తరహాలో తమ కార్యకలాపాలను ప్రారంభించారు. ఖనిజ సంపద లూటీ జరుగుతున్నా సంబంధిత స్థానిక ప్రభుత్వ శాఖలు స్పందించకపోవడం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది. సదరు వ్యక్తుల కనుసన్నల్లో అక్రమ రవాణా నిర్విఘ్నంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత ప్రభుత్వ శాఖలు చోద్యం చూస్తూ ప్రేక్షక పాత్ర పోషిస్తుండడంపై ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా అక్రమ రవాణా వ్యవహారాన్ని ఎర్రగుంట్ల మండల తాహసీల్దార్ శోభన్ బాబు దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత వీఆర్ఓ నరసింహులును తన ఛాంబరు లోకి పిలిపించుకొని సదరు వాహ నాలను అడ్డుకోవాలని ఆదేశాలిచ్చారు. నరసింహులు సదరు వాహనాలను ఆపేందుకు ప్రయత్నించగా ఖాతరుచేయకుండా వెళ్లినట్లు నరసింహులు చెప్పడం గమనార్హం. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి పలువురు పౌరులు తీసుకుపోవడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

రాయల్టీ మొత్తం తగ్గేలా చూడాలని నేతలకు వినతి

ఆది, భూపేష్‌లను కలిసిన వ్యాపారులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నాపరాళ్ల రవాణాకు సంబంధించి రాయల్టీ పన్ను చెల్లింపు వ్యవ హారంలో కొంత మొత్తం తగ్గేలా చర్యలు తీసు కోవాలని స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, నియో జకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని వ్యాపారులు కోరారు. ఎర్రగుంట్ల ప్రాంతానికి చెందిన పలువురు నాపరాయి పరిశ్రమ యజమానులు, వ్యాపారులు శనివారం ఆది, భూపేష్ లను కలిసి ఈ మేరకు వినతి చేశారు. వ్యాపారాలు అంతంత మాత్రంగా ఉన్న కారణంగా రాయల్టీ అధిక మొత్తం చెల్లింపు భారంగా ఉందని నేతలకు వ్యాపారులు వివరించారు. స్పందిం చిన నాయకులు సంబంధిత కాంట్రాక్టరు, ఉన్నతాధికారులతో సెల్‌ఫోన్‌లో చర్చించారు. గత తరహా రూ.125 మాత్రమే చెల్లిస్తారని సూచించారు. ఇంతకన్నా అదనంగా చెల్లించే పరిస్థితి లేదని ఈ మేరకు మాత్రమే స్వీకరించాలని నాయకులు కోరారు.

హ్యూమన్ రైట్స్ నియోజకవర్గ మహిళా చైర్మన్ గా రాణెమ్మ

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణానికి చెందిన అన్నపురెడ్డి రాణమ్మకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జమ్మలమడుగు నియోజకవర్గ మహిళా చైర్మన్‌గా హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు తాళ్లూరి ప్రసన్నకుమార్ నియమిం చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రాణమ్మ మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజక వర్గంలోని మరియు జిల్లాలో, రాష్ట్రంలో మహిళల పట్ల జరుగు తున్న దాడులు అణగారిన వర్గాల ప్రజలకు జరిగే ఇబ్బందులకు వారి తరపున. నిలిచి హ్యూమన్ రైట్స్ ద్వారా సంబంధిత అధికారులు, నాయకులతో పోరాడి వారికి న్యాయం చేస్తానని తెలిపారు. అలాగే స్కూలు, కాలేజీలలో చదువు కునే విద్యార్థుల పై జరుగుతున్న అఘాయిత్యాల పై రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గ మహిళా చైర్మన్‌గా నాపై నమ్మకంతో నన్ను ఎంపిక చేసినందుకు రాష్ట్ర కమిటీ నాయకులు పొన్నబోయిన గురుమూర్తి యాదవ్, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తమాస్ భాస్కర్ బాబు, సీనియర్ న్యాయవాది కుంటుమల్ల రామ మోహన్, ఎస్సీ సెల్ చైర్మన్ దారా ఓబులేసులకు కృతజ్ఞతలు తెలిపారు.

దేవుని గడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ శ్రేణుల పూజలు..

విశాలాంధ్ర- కడపకార్పొరేషన్: తిరు మలలో లడ్డుపై రాజకీయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును ఆ తిరుమల నాధుడు వెంకటేశ్వరుడు వదిలిపెట్టరని వైసిపి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి,మాజీ ఉప ముఖ్య మంత్రి అంజాద్ భాష, మేయర్ సురేష్ బాబులు అన్నారు. శనివారం కడప నగరంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం దేవుని కడపలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత్వం నా మతం అని వైయస్ జగన్ ఎన్నోసార్లు చెప్పారన్నారు. దేవుడి విషయంలో రాజకీయాలు చేయడం చంద్రబాబు అలవాటే అన్నారు. తిరుమలకు వస్తున్న వైయస్ జగన్‌కు అనేక ఆంక్షలు పెట్టడం సరికాదన్నారు. కనీసం దైవదర్శనానికి వెళ్ళనివ్వకుండా అనేక మంది వైసీపీ శ్రేణులకు నోటీసులు ఇచ్చి వెళ్లొద్దంటూ హెచ్చరించారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అడుగడుగునా వైయస్ జగన్ ను అవమానిస్తూనే ఉన్నారన్నారు. చంద్రబాబు చేస్తున్న అరాచకాలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పులి సునీల్ కుమార్, చెన్నయ్య, ఎన్ఆర్‌ఐ బి హెచ్ ఇలియాస్, ఆరిఫుల్ల, జయ చంద్ర రెడ్డి, మాస్టర్ అహమద్, దాసరి శివ, మునిశేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, మహిళ నాయకురాలు వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేఎల్ఎంలో జేఎన్‌టీయు లెవెల్ బ్యాడ్మింటన్ సెలక్షన్ పోటీల ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బ్యాడ్మింటన్ క్రీడ ఆడే వాళ్ళు ఫిట్నెస్ కలిగి వుంటారని, క్రీడలు దేహ దారుఢ్య ప్రసాదిస్థాయని,ఒక సర్వేను ఉటంకిస్తూ కందుల గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు, జే. ఎన్. టి యు,అనంతపురం పరిధిలోని కళాశాలల సెలక్షన్ పోటీల ప్రారంభానికి విచ్చేసి ఆటలను ఆరంభించారు.ఆయన మాట్లాడుతూ తమ ఇండోర్ స్టేడియంలో ఉన్న వసతులను క్రీడాకారులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.విద్యార్థులు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ముఖ్య అతిథి. జేఎన్‌టీయు, అనంతపూర్ స్పోర్ట్స్ కౌన్సిల్. సెక్రటరీ బి.జోజి రెడ్డి మాట్లాడుతూ ఈ సెలక్షన్ మ్యాచుల్లో బాగా రాణించి యూనివర్సిటీ టీంలో స్థానం పొందాలని కోరారు.కళాశాల యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలిపారు. కేఎల్ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి రత్నమ్మ మాట్లా డుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందే అవకాశాలు ఉన్నాయి అని తెలిపారు,తద్వారా జీవితంలో స్థిరపడతారు అని తెలిపారు. ఆ తర్వాత వివిధ కళాశాలల విద్యార్థులు బ్యాడ్మింటన్ సెలక్షన్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మంచి ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.క్రీడాకారులకు నుంచి పోటీ ఎదురయ్యింది.

నగర పంచాయతీ ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి ..

-మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నగర పంచాయతీ ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించి వివిధ కార్యక్రమాలకు చేపడు తున్నామని జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ యాంటీ రాబిస్ దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగు నగర పంచాయతీలోని వీధి కుక్కలకు రాబిస్ వ్యాక్సినేషన్ స్థానిక ప్రభుత్వ వైద్యాశాలలో వేశారన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.శ్రీధర్ రెడ్డి,డాక్టర్.జాన్ సుధాకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ మధుకుమార్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : రవీంద్రనాయక్

విశాలాంధ్ర - సుండుపల్లి : మండ లంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల నందు,రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు,బాలల లైంగిక వేదింపులు, బాలల అక్రమ రవాణా పైన శనివారం అవగాహన కల్పించి,ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర నాయక్ మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం వలన, వారు అనారోగ్యం బారిన పడతారన్నారు. గృహ హింస, చిన్న వయస్సులో గర్భం దాల్చి, రక్తహీనతకు గురి కావడం, శిశు మరణాలు ఎక్కువ జరుగుతాయన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న మాట్లా డుతూ విద్యార్థులు బాల్య దశలో మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, అలాగే తమ తోటి విద్యార్థుల పట్ల స్నేహం భావం కలిగి,వారిని అవహేళన చేయ రాదని, గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి,వివరించారు,ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రవీంద్ర,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రేబిస్ వ్యాధి.. ప్రమాదకరం : డా.నాగరాజు

విశాలాంధ్ర -కడప : మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్,నాగరాజు పేటలో వరల్డ్ రేబిస్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.నాగరాజు విద్యార్థి, విద్యార్థినులకు రేబిస్ వ్యాధి అనేది చాలా ప్రమాదకరమైన వ్యాధి అన్నారు. ఇది వీధి కుక్కలు, పిల్లులు, ఇతర జంతువులు కరవడం వలన మనుషులకు సంక్ర మిస్తుందని తెలిపారు. జంతువులు కరిచినప్పుడు గాయాన్ని 15 నిమిషాల పాటు మంచి నీటితో శుభ్రపరచాలని,వెంటనే ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈ రేబిస్ వ్యాక్సిన్ జంతువులు కరిచిన వెంటనే 1డోసు తర్వాత 3,7,14, 28వ రోజున మొత్తము 5డోసులుగా తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. ఈ రేబిస్ వ్యాక్సిన్ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వ్యాక్సిన్ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు, డాక్టర్ రమేష్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఆర్పీ ఎస్కె, ఎం.డి కాజా మొహిద్దీన్ ఎపిడమాలజిస్ట్, కవిత హెడ్ మిస్ట్రస్, సిబ్బంది, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడల్లో బంగారు పతకాలను సాధించిన బీరం కళాశాల విద్యార్థి

విశాలాంధ్ర - చెన్నూరు : అన్న మయ్య జిల్లా, రైల్వే కోడూరు ప్రభుత్వ కళాశాలలో ఎస్‌జిఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్- 19 ట్రిపుల్ జంప్, వ్రెజిలింగ్ జిల్లాస్థాయి క్రీడల్లో వైయస్సార్ కడప జిల్లా బీరం జూనియర్ కడప కళాశాల విద్యార్థి అయిన వేముల ముని చైతన్య (ఇంటర్ ఫస్టియర్) విద్యార్థి అత్యుత్తమమైన ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయిలో రెండు బంగారు పతకాలను సాధించి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాధించాలనే సంకల్పం బలంగా ఉంటే విశ్వం మొత్తం మనకు అనుకూలంగా మారి మనకు సహకరిస్తూ మనల్ని గెలుపు బాటలో నడిపిస్తుందన్నారు. ఒకటి కాదు రెండు బంగారు పత కాలు సాధించిన ఘనత బీరం జూనియర్ కళాశాల - కడప విద్యార్థులకు సొంతమన్నారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థి ముని చైతన్యను ఘనంగా సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో బీరం విద్యా సంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, బీరం జూనియర్ కళాశాల -కడప ప్రిన్సిపల్ బషీర్ అహమ్మద్, వైస్ ప్రిన్సిపల్ సుధారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధ్యాపక బృందం పనితీరును ప్రశంసించిన డిఇఓ

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : మండల కేంద్రం చిట్వేల్ రోడ్డు లోని బాలికల ఉన్నత పాఠశాలను, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను శనివారం అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల ప్రగతి, పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధ్యాపక బృందం పనితీరును డిఇఓ ప్రశంసించారు.డిఇఓ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు కరెక్ట్‌గా సమాధానం చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ఉత్తీర్ణత శాతం సాధించాలని సూచించారు.స్వర్ణాంధ్ర 2047 సాధించాలన్నారు. హెచ్ఎం సి రామయ్య,అధ్యాపక బృందం రామకృష్ణయాదవ్, మందపాటి కృష్ణయ్య, రాజీసం యుక్త, సుజాత, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

షేక్ ఇంతియాజ్‌కు ఘన సన్మానం



విశాలాంధ్ర - ఖాజీపేట : మం డల కేంద్రానికి చెందిన షేక్ ఇంతియాజ్‌కు శనివారం ప్రము ఖకవి గుర్రం జాషువా జయంతి సందర్భంగా కడప నగరంలోని సిపి బ్రౌన్ గ్రంథాలయంలో కడప జిల్లా కవులు, రచయితలు ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇంతియాజ్ కు గ్రంథాలయంలో శాశ్వత సభ్యత్వం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జానుమద్ది విజయభాస్కర్, గానుగ పెంట హనుమంతరావు, చింతకుంట శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.